క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

హుజూర్‌నగర్ : నియోజకవర్గ ప్రజలకు బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి ప్రజలకు ఆయురారోగ్య, అష్టఐశ్వర్యాలు ఇవ్వడమే కాకుండా వారి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, సరి కొత్త విజయాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతిని కలిసిన నాయకులు

గరిడేపల్లి : కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, కటకం రమేష్, ఎంపీటీసీ మేళ్లచెరువు వెంకటరమణ, కటకం లక్ష్మీనారాయణ, వనపర్తి గుర్వయ్య, బత్తిని రాంబాబు, నేలపట్ల వెంకటేశ్వర్లు, కటకం జస్వంత్, మచ్చ హుస్సేన్, నక్క వెంకన్న, సోమగాని వెంకన్న, చిలక మనోజ్, సాయి, షేక్ అఫ్రిది, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి


సాయాగౌడ్, తహసీల్దార్

కోదాడరూరల్ : అర్హత కలిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సాయాగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు నమోదు కోసం తహసీల్దార్ కార్యాలయాల్లో ఫామ్ 18ని నింపి అక్కడే ఇవ్వొచ్చని, ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు కూడా తిరిగి కొత్తగా ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని, పట్టభద్రులకు ఏ మండలంలో సాధారణ ఓటు ఉంటుందో అక్కడ మాత్రమే దరఖాస్తు చేయాలని సూచించారు. దరఖాస్తులకు ఫిబ్రవరి 6 వరకు గడువు ఉందని అన్నారు.

మెల్విన్ జోన్స్‌కు నివాళి


మెల్విన్ జోన్స్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలో శనివారం లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు లయన మెల్విన్ జోన్స్ జయంతిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెల్విన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా చైర్‌పర్సన్ బట్టు మధు, రామస్వామి, రంగారెడ్డి, సైదులు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వాల నమోదు


చిలుకూరులో సీపీఐ సభ్యత్వాల నమోదును ప్రారంభిస్తున్న పార్టీ నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలో శనివారం సీపీఐ నాయకులు ఆ పార్టీ సభ్యత్వాల నమోదును ప్రారంభించారు. గ్రామంలో 350 మందికి పార్టీ సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కొండా కోటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు ఆంజనేయులు, నాయకులు బాలేబోయిన రవి, కస్తూరి సత్యం, మండవ వెంకటేశ్వర్లు, మాచర్ల వెంకటి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చయ్య ఆశయాలు సాధించాలి


పిచ్చయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : సీపీఎం సీనియర్ నాయకుడు పారుపల్లి పిచ్చయ్య ఆశయాలను సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని శ్రీనివాసపురంలో పిచ్చయ్య 21వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు తంగెళ్ల వెంకటచంద్ర, మాడూరి నర్సింహాచారి, శేషగిరిరావు, గోపరాజు, నారాయణరెడ్డి, శశికళ, పూర్ణాహుతి, సంజీవరెడ్డి, గోపాలరావు, మట్టారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


మఠంపల్లి : రఘునాథపాలెంలో ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


హుజూర్‌నగర్ : 13వ వార్డులో ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్‌రూరల్ : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం మండలంలోని లింగగిరిలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను క్రీడా సంబరాల కన్వీనర్ ఎండీ నిజాముద్దీన్‌తో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పార్టీలకతీతంగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా 50 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, మాజీ జెడ్పీటీసీ హఫీజానిజాముద్దీన్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, రాఘవయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని 13 వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి తరుపున ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిత ప్రతాపరెడ్డి, కౌన్సిలర్ రాజానాయక్, కోతి సంపత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, శకుంతల, సావిత్రి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు తప్పనిసరిగా అమలుచేస్తాం

మఠంపల్లి : ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా త్వరలోనే అమలు చేస్తుందని, ప్రతిపక్షాల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రఘునాథపాలెంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగానిర్వహిస్తున్న జిల్లా స్థాయి ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం స్థానికంగా రాజీవ్‌గాంధీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంజీనాయక్, పీఏసీఎస్ మండల చైర్మన్ రామచంద్రయ్య, ఎంపీటీసీ చెన్నయ్య, నిజామ్, జమీల్, భద్రారెడ్డి, భాస్కర్ నాయక్, అప్పారావు, రవీందర్‌రెడ్డి, నాగుల్‌మీరా, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో సంక్రాంతి సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు, ఉపసర్పంచ్ శాంతి నరసింహారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్యయాదవ్, సైదాహుస్సేన్, లక్ష్మణ్‌రాజు, వెంకటేశ్వర్లు, లచ్చయ్య, వెంకటనరసయ్య, వెంకన్న, నాగయ్య, లింగరాజు, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో విన్నర్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంజీనాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో విన్నర్స్ అకాడమీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, వంటిపులి శ్రీను, కీసరి వెంకన్న, గడ్డం వీరయ్య, బండి వెంకటరెడ్డి, సైదయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

చిలుకూరు : యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిలుకూరులో కబడ్డీ క్రీడాకారులు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ, సర్పంచ్ కొడారు బాబు, కోదాడ మాజీ సర్పంచ్ యర్నేని బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కేఎల్‌ఎన్ ప్రసాద్, యడవెల్లి పుల్లారావు, సొందుమియా, నెల్లూరి నాగేశ్వరరావు, నరసింహారావు, వార్డు సభ్యురాలు ముహందాబేగం, నిర్వాహకులు కొండా వినయ్, కొండా ఉదయ్, సురేష్, మనోహర్, నవీన్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి


చిలుకూరులో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న దొడ్డా నారాయణరావు


మఠంపల్లి : యాతవాకిళ్లలో వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంజీనాయక్


మఠంపల్లి : యాతవాకిళ్లలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు

బీజేపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం


సమావేశంలో మాట్లాడుతున్న యాకూబ్

గరిడేపల్లి : బీజేపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యమని, కేవలం కుల, మత రాజకీయాలు చేస్తూ కాలం వెళ్లదీస్తోందని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ ఆరోపించారు. శనివారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో నంద్యాల పిచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఎనిమిది ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉన్న పరిశ్రమలను మూసివేస్తూ పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమలను అప్పజెప్పుతుందని అన్నారు. మూడోసారి అధికారంలోకి రావటం కోసం రాముని పేరుతో రాజకీయాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపుపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వీరారెడ్డి, చింతల సీతారాములు, పందిరి వీరారెడ్డి, సంద్ర బాలయ్య, ఠాగూర్, నంద్యాల పిచ్చిరెడ్డి, రాంబాబు, కుసుమ భిక్షరెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : అర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రీనివాసపురం గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు కోరారు. శనివారం శ్రీనివాసపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2003 సంవత్సరంలో సర్వే 665, 666లో 9 ఎకరాల 47 సెంట్ల భూమిని కొనుగోలు చేసి 186 మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చిందని తెలిపారు. కాగా, 2023లో తిరిగి ఆ ప్లాట్ల లేఅవుట్‌లో మార్పులు చేసి 286 మందికి ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు. దీనిలో మొదటిసారి పట్టాలు పొందిన వారిలో 50 మందికి రెండోసారి పట్టాలు రాలేదన్నారు. దీంతో మొదటిసారి వచ్చిన ప్లాట్ల అర్హులను గుర్తించి వారికి వచ్చేలా చూడాలని అధికారులను కోరామన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఇటీవల విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాలరావు, పార్టీ నాయకులు పారుపల్లి చంద్రశేఖర్, ఎరుకల వినోద్, నాగార్జున, అప్పారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

• కప్పేసిన మంచు దుప్పటి


హుజూర్‌నగర్ పట్టణాన్ని మంచు కప్పేసింది. శనివారం ఉదయం 9 గంటల వరకు మంచు కురిసింది. దీంతో పక్కన ఇల్లు కూడా సరిగా కినిపించలేదు. రోడ్లపై వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లాల్సి వచ్చింది. – హుజూర్‌నగర్

మఠంపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

• సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు

మఠంపల్లి : మఠంపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలతో ఆర్డీఓ, డీఎల్‌పీఓల విచారణ మేరకు పంచాయతీ కార్యదర్శి దేవరం శ్రీకాంత్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డికి షోకాజ్ నోటీసులిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈవిషయమై ఎంపీఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, డీఎల్‌పీఓ శ్రీరాములు గ్రామ పంచాయతీలోని తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం పంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ధ్రువీకరించి కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ, సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం వాస్తవమేనని ధ్రువీకరించారు. కాగా, స్థానిక నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీలో జరిగిన ఆదాయ, వ్యయాలపై పూర్తిస్థాయిలో వివరాలు వెల్లడించాలని కోరుతున్నారు.

కిరాణ దుకాణాలపై ఎక్సైజ్ దాడులు సరికాదు

నేరేడుచర్ల: హిందువుల పండుగలకు బెల్లం వాడకం అనివార్యమని, బెల్లం అమ్మకాలతో సారాయి తయారవుతుందనే నేపంతో ఎక్సైజ్ అధికారులు పండుగల సందర్భంగా కిరాణ దుకాణాలపై దాడులు చేయడం సరికాదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. దుకాణాలపై దాడులను తక్షణమే విరమించుకోవాలని కోరారు. దుకాణాలపై కాకుండా సారా తయారీ కేంద్రాలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి సింహాద్రి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పున్నయ్య, చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధర్మ భిక్షం జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి

దురాజ్‌పల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి తరం కమ్యూనిస్టు నాయకుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, శ్రీనివాస్, శంకర్, అశోక్ కుమార్, రాము, నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు మెరుగు పరుస్తాం

• కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


కోదాడ : 6వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి


మునగాల : నూతన సంవత్సర వేడుకలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : పట్టణంలో మౌలిక వసతుల మెరుగుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణ పరిధిలోని 6, 19 వార్డుల్లో రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాభివృద్ధే లక్ష్యంగా రానున్న రోజుల్లో ప్రత్యేక ప్రణాళికను తయారు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పట్టణంలో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కోల్ల ప్రసన్నలక్ష్మి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కోల్ల కోటిరెడ్డి, శీరంశెట్టి వెంకటేశ్వర్లు, చిత్తలూరి శివయ్య, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, సామినేని ప్రమీల, డీసీ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుదాం

కోదాడ : రాజకీయాలకు అతీతంగా కోదాడ పట్టణాభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోదామని, అభివృద్ధిలో ప్రతిఒక్కరిని భాగస్వాములను చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి కోదాడ పట్టణంలోని 27, 14వ వార్డులలో ఆమె పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షాబుద్దీన్, కమదన చందర్‌రావు, సామినేని ప్రమీల, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఈదుల కృష్ణయ్య, మల్లీశ్వరి రామినేని శ్రీనివాస్, బాజాన్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

పెనుయేలు సంస్థ సేవలు అభినందనీయం

మునగాల : పెనుయేలు వర్షిప్ కేంద్రాల ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బిషప్ డా.జె.సుదర్శనం చేస్తున్న సామాజిక సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే నలమాద పద్మావతి కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పెనుయేలు కుటుంబ నూతన సంవత్సర వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. నూతన సంవత్సరంలో క్రైస్తవులు అందరూ సంతోషంగా ఉండాలని కోరారు. సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు డా.కె.శ్రావణ్‌కుమార్ పలు క్రైస్తవుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపీటీసీ ఉప్పుల రజిత, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కాంగ్రెస్ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకిరెడ్డి, వేనేపల్లి వీరబాబు, క్రైస్తవ సంఘం నాయకులు రూఫస్‌నాయక్, పెనుయేలు సంస్థ అధ్యక్షుడు జె.జె.సామ్యూల్ సన్, ప్రవీణ్, రాజేష్, ప్రభాకర్, క్రైస్తవులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు


హుజూర్‌నగర్ : స్వామివారి కోవెల సేవలో పూజారులు, అధికారులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆలయంలో స్వామివారికి ప్రాతః కాలార్చన, సుప్రభాత సేవ, శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ, అష్టోత్తరాలతో పూజలు చేశారు. అమ్మవారిని తులసి మాలలతో అలంకరించి పల్లకీలో ఉంచి దేవాలయం చుట్టూ కోవెల సేవ నిర్వహించారు. మహిళలు నీరాజనాలతో హారతులు సమర్పించారు. కాగా ఆదివారం నిర్వహించే గోదా కళ్యాణానికి ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో పూజారులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

గోదాదేవికి పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, మంజరి ఉత్సవం, శ్రీగోదాదేవికి పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మాదిగ ఉపకులాలు సంఘటితం కావాలి


నడిగూడెంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు

నడిగూడెం : ఎస్సీ వర్గీకరణ సాధనకు మాదిగ, మాదిగ ఉప కులాలు సంఘటితం కావాలని మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ నడిగూడెం మండల అధ్యక్షుడిగా చాకిరాలకు చెందిన మిట్టగణుపుల మోషె, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రత్నవరంనకు చెందిన మొలుగూరి సైదులు, అధికార ప్రతినిధిగా చేకూరి నాగరాజు, ఉపాధ్యక్షులుగా కిన్నెర సుధాకర్, నూకపంగు నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా మందుల రాంబాబు, కార్యదర్శులుగా పాముల ఉపేందర్, మాధవరావును ఎన్నుకున్నారు. సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు పందిటి నవీన్, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు నూకపంగు గుర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు గోదా సమేత శ్రీనివాస కల్యాణం

భానుపురి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గత నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాలు ఆదివారం గోదా శ్రీనివాస కల్యాణంతో ముగియనున్నాయి. దేవాలయ పశ్చిమ భాగంలో ఉన్న మైదానంలో శ్రీ గోదా శ్రీనివాస కల్యాణం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సుమారు వెయ్యి మంది దంపతులు కూర్చొని కల్యాణం జరిపే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని కోరారు. కల్యాణానంతరం శ్రీ ఇమ్మడి సోమనరసయ్య దంపతులు, సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిర్వహించే అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

తుంగతుర్తి : సమాజంలో ఆర్య వైశ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి శనివారం మండల కేంద్రంలో బహుమతులను ప్రదానం చేశారు. ఆర్యవైశ్యులు పేద ప్రజలకు సేవలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ముగ్గుల పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెబుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఓరుగంటి సత్యనారాయణ, పాలవరపు సంతోష్, శ్రీనివాస్, లక్ష్మయ్య, నాగన్న, వెంకన్న, మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన మత్స్య సొసైటీ ఎన్నికలు

• చైర్మన్ పదవిని దక్కించుకున్న సంపెట రవిగౌడ్ వర్గం
• భారీ బందోబస్తు నడుమ జరిగిన ఎన్నికలు


నూతనంగా ఎన్నికైన మత్స్య సొసైటీ చైర్మన్, సభ్యులతో నాయకులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ మత్స్య సహకార సంఘం ఎన్నిక శనివారం ముగిసింది. తొమ్మిది మంది డైరెక్టర్‌లకు గాను కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మద్దతుదారులు చెరో నాలుగు గెలవగా ఒకరు ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. ఉత్కంఠభరితంగా మారిన ఈ ఎన్నికలో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ మద్దతుదారుడైన దేవపంగు వెంకటి చైర్మన్‌గా గెలుపొందాడు. గెలుపొందిన డైరెక్టర్‌లలో చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శులను ఎన్నుకునేందుకు ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం తొమ్మిది మంది డైరెక్టర్‌లతో ఓటింగ్ నిర్వహించారు. వారిలో చైర్మన్ పదవికి రెండు నామినేషన్‌లు దాఖలు కాగా వైస్ చైర్మన్‌గా దేవపంగు ముత్తయ్య, కార్యదర్శి పదవికి వేముల వీరబాబు మాత్రమే నామినేషన్ వేయడంతో వారి ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆ తర్వాత చైర్మన్ పదవికి పోటీచేసిన ఇద్దరిలో దేవపంగు వెంకటికి ఎక్కువ ఓట్లు పడటంతో ఆయన గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

డీఎస్పీ పర్యవేక్షణలో భారీ బందోబస్తు

ఇరు పార్టీలకు చెందిన రెండు వర్గాలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గ్రామంలో ఒక్కసారిగా సాధారణ ఎన్నికల వాతవారణం నెలకొంది. శుక్రవారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొనడంతో అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ ప్రకాష్ పర్యవేక్షణలో రూరల్, పట్టణ, మునగాల సీఐలు రామకృష్ణారెడ్డి, రాము, వీరరాఘవులు, రూరల్ ఎస్ఐ, అనంతగిరి ఎస్ఐలు సాయిప్రశాంత్, అనిల్‌రెడ్డి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.